**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి**
**మరియు**
**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్**
**సి.యం.ఏ.నెంబర్లు.478/2016**

**తీర్పు: (గౌరవనీయలైన** న్యాయమూర్తి *శ్రీ.సి.వి. నాగార్జున రెడ్డి ద్వారా వెలువడినది)*

XIII అదనపు జిల్లా జడ్జి, నర్సరావు పేట (క్లుప్తంగా క్రింది కోర్టు) ఓ.ఎస్.నెం.41/2014లోని ఐ.ఎ.నెం.881/2014లో తేది.03-02-2016 నాటి ఉత్తర్వు నుండి ప్రస్తుత సివిల్ మిస్లేనియస్ అప్పీలు వెలువడినది.

2. దావా షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు చేయుటకు, అప్పీలుదారుడు, ప్రతివాదులు 1 మరియు2 లతో ఒప్పందం చేసుకోనెను.క్రయ ఒప్పందం అమలులో ఉండగా, ప్రతి-వాదులు 1 మరియు 2 చట్ట వ్యతిరేకంగా, ప్రతివాది నెం.3కి విక్రయించెననునది అతనిచే వాదించబడుతున్న వ్యాజ్యముఆయన, షరతుల ప్రకారం ఒప్పందం అమలు కొరకు పైన పేర్కొన్న దావాను దాఖలు చేసెను.పేర్కొన్న దావాలో, అప్పీలుదారుడు షెడ్యూల్, దావా ఆస్తిని అన్యాక్రాంతము చేయుట నుండి ప్రతివాదుల నిరోధించుట కొరకు ఇంజంక్షన్ కోరుతూ ఐ.ఏ.నెం.881/2014 దాఖలు చేసెను. ప్రతివాదులు నెం.లు 1 మరియు 2లు మాత్రమే వ్యాజ్యంను ప్రతి ఘటిస్తున్నారు. ప్రతివాది నెం.3 ఏక పక్షముగా ఉండెను. అప్పీలుదారుని పక్షమున, క్రయ ఒప్పందమును, ప్రతివాదులు 1 మరియు 2లు అమలు చేసిన విషయంలో ఏ వివాదం లేదనియు, మరియు క్రయ ఒప్పందం అమలును షరతుల ప్రకారం చేయుట కొరకు మాత్రమే దావా వేయబడినందున వలన, ప్రతివాదులను కనుక దావా

షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము చేయుట కొరకు అనుమతించబడినచో, దావా ప్రయోజనమే ఓడిపోవునని, క్రింది కోర్టు పరిశీలించుచూ, ఐ.ఏ.ను అనుకూలంగా పరిష్కారించెను. మరియు ప్రతివాదులను షెడ్యూల్ దావా ఆస్తిని అన్యాక్రాంతము చేయుట నుండి మాత్రమే నిరోధించబడినారు.ప్రతివాది నెం.3 ఏక పక్షముగా ఉండినట్లు కనుపించుచున్నది, క్రింది కోర్టు ఇంజంక్షన్ ఉత్తర్వులో అతనిని చేర్చుటలో విఫలమైనదిమూడవ ప్రతివాది పై ఇంజంక్షన్ ఉత్తర్వు ఇవ్వకపోవుట వలన, వ్యధితుడైన, మొదటి మరియు రెండవ ప్రతివాదుల క్రయదారుడైన అప్పీలు దారుడు, ప్రసుత అప్పీలును వేసెను.

3. మూడవ ప్రతివాది ఐ.ఏ.ను ఎదుర్కోలేదును వాస్తవము వివాదంలో లేదు. మొదటి మరియు రెండవ ప్రతివాదుల నుండి క్రయ దారుడైనందున ఐ.ఏ.నెం.881/2014లో క్రింది కోర్టు పేర్కొన్న పరిశీలనల మూడవ ప్రతివాదిని బద్దునిగా చేయును. ఐ.ఏ.నెం.881/2014లోని ఉత్తర్వుపై మూడవ ప్రతివాది ఎటువంటి అప్పీలును వేయలేదు.మూడవ ప్రతివాది యొక్క విద్యావంతుడైన న్యాయవాది శ్రీ.కె.జయకుమార్, తన యొక్క కక్షిదారుడు తన స్వంత అనుభవము కొరకు ఆస్తిని కొనుగోలు చేసేననియు మరియు, దావా పెండింగులో ఉండగా ఆస్తిని క్రయము చేయు ఉద్ధేశ్యము లేదనియు, నివేదించెను.

4. పైన ఉదహరించబడిన వాస్తవములు మరియు కేసులోని పరిస్థితులలో, మొదటి మరియు రెండవ ప్రతివాదుల విషయంలోవలెనే, మూడవ ప్రతివాది కూడా ఇంజంక్షన్ ఉత్తర్వునకు

బద్ధునిగా ఉండవలెను. ఆ ప్రకారంగా, సివిల్ మిస్లేనియస్ అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది.

5. సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడినందున సి.ఎం.ఏ.ఎం.పి.నెం. 927/2016, నిష్ఫలమైనదిగా ముగించబడినది.

----------------------

**శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి.న్యాయమూర్తి**

--------------------

**జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి.**

తేదీ: 27-09-2016.